తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

సోమవారం
28 జూలై 2025 | పేజీలు : 08

Follow :




# పర్యావరణ పరిరక్షణకు లైన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయం

- పర్యావరణ పరిరక్షణకు లైన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయం
- భాగ్యనగర్ గ్రీన్ సిటీ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన హరితహారం

**కాప్రా జూలై 27 (జనం సాక్షి ) :** పర్యావరణ పరిరక్షణకు లయన్ క్లబ్ విరివిగా నాటుతున్న మొక్కల కార్యక్రమం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇమ్మిడిశెట్టి రామానుజం అన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ జైజవాన్ కాలనీ పార్క్ నెంబర్ త్రీలో లైన్స్‌క్లబ్ ఆఫ్ భాగ్యనగర్ గ్రీన్ సిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఆయనతోపాటు కుషాయిగూడ సబ్ ఇన్స్పెక్టర్ నిర్మల వెంకన్న పాల్గొని మొక్కలు నాటారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రతి ఒక్కరు మూడు మొక్కలు నాటాలని భాగ్యనగర్ గ్రీన్ సిటీ లైన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ వడ్లోజు జ్యోతిర్మయాచారి అధ్యక్షతన చేపట్టిన సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ శానిటేషన్ సిబ్బందికి అన్న వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ గ్రీన్ సిటీ లయన్స్ క్లబ్ చేస్తున్న ప్రజాహిత సంక్షేమ కార్యక్రమాలు మరింత విస్తరించాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ జ్యోతిర్మయాచారి తో పాటు లయన్ మహంకాళి నరసింహ చారి, కార్యదర్శి విష్ణు సాయి ప్రసాద్, కోశాధికారి యాదగిరి,యూత్ కాంగ్రెస్ నాయకులు నారాయణ రఘు తదితరులు పాల్గొన్నారు.



## చిల్కానగర్‌లో ఫలహారం బండి ఊరేగింపుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**ఉప్పల్ జూలై 27 ( జనం సాక్షి):** బోనాలను పురస్కరించుకొని చిల్కానగర్‌లో ఉర్సు పెంటయ్య అద్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న రోడ్డు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి కార్యక్రమంలో కొంపల్లి బాలరాజ్, ఆగంరెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, నల్లవెలి మహేందర్ ముదిరాజ్, మంచాల రఘు, అంజయ్య, అమర్, సత్యం, కిరణ్, రాధాకృష పాల్గొన్నారు.

## సంక్షోభంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ

- ప్రజా ఉద్యమాలే మార్గం..
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్
- మేడ్చల్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం




## కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

### వికలాంగులకు 6000/- పింఛన్ ఇవ్వాలి

**మర్పల్లి జూలై 27 (జనంసాక్షి)**
అధికార పార్టీ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు 6000/- పింఛన్ ను వెంటనే అమలు చేయాలని మర్పల్లి మండల ఎంఆర్పిఎస్ ఇంచార్జి గుట్ట కింది రవి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వికలాంగులతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ వితంతువులకు వికలాంగులకు ఒంటరి మహిళలకు ఇస్తున్న పింఛన్ సరిపోవడం లేదని అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం పింఛను పెంచాలని, లేని ఎడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు అన్నారు. ఆగస్టు రెండున కొడంగల్‌లో జరగబోయే సన్నాహక సరస్సులు విజయ



వంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దప్పు జగన్. తుమ్మలపల్లి గ్రామ అధ్యక్షులు దొడ్ల బాబు, ఉపాధ్యక్షులు దొడ్ల మోహన్ మాదిగ, అనిలా, చంద్రమ్మ, మంగమ్మ, తుల్జమ్మ, గుల్ల రాజు, సాయిలు,బాలయ్య, సాయమ్మ, పార్వతమ్మ, లక్ష్మమ్మ, రాములు, బాల్ ఒడ్డి, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

# కొండాపూర్‌లో రేవ్ పార్టీ భగ్నం

### పోలీసుల అదుపులో 9 మంది ఇద్దరు పరారి

శేరిలింగంపల్లి, జూలై 27 (జనంసాక్షి) :
శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులు, మాదాపూర్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా శనివారం రాత్రి భారీ రేవ్ పార్టీ ని భగ్నం చేశారు. పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి రేవ్ పార్టీని అడ్డుకోవడం కొండాపూర్ ప్రాంతంలో సంచలనంగా మారింది. శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీస్ విభాగం అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం... కొండాపూర్ లోని ఎస్వి నిలయం అపార్ట్మెంట్ లో రేవ్ పార్టీ జరుగుతుందన్న పక్కా సమాచారంతో అబ్కారి శాఖ, ఎస్.టి.ఎఫ్ విభాగం ఎస్సై సంధ్య తన సిబ్బందితో కలిసి కొండాపూర్ లోని ఎస్వి నిలయంపై దాడి చేశారు. స్థానికులకు అనుమానాస్పద కదలికలు కనిపించడంతో ఎక్సైజ్ పోలీసులకు ఉప్పందించగా పక్కా సమాచారంతో దాడులు నిర్వహించిన ఎక్సైజ్ పోలీసులు ఇందులో క్రియాశీల పాత్రను పోషించిన 11 మందిపై కేసు నమోదు చేయడం జరిగింది. అయితే రేవ్ పార్టీలో భాగస్వాములైన తొమ్మిది మందిని అదుపులోకి తీసుకొనగా మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. పరారైన ఇద్దరిపై కూడా కేసు నమోదు చేశామని స్పెషల్ టాస్క్ ఫోర్స్ విభాగం ఎస్సై సంధ్య తెలిపారు. అదుపులోకి తీసుకున్న వారిని శనివారం



రాత్రే దర్యాప్తు నిమిత్తం ఎక్సైజ్ పోలీసులకు అప్పగించడం జరిగింది. కాగా రేవ్ పార్టీ ప్రధాన నిర్వాహకులుగా శివరాం నాయుడు, వాసు గా పోలీసులు నిర్ధారించారు. వీరంతా ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించడం జరిగిందని, వారి వద్దనుండి ఆరు కార్లు, రెండు కేజీల గంజాయి,50 ఓజి కుష్ గంజాయి,11.57 గ్రాముల మ్యూజిక్ ము, 1.91 గ్రాముల చెరాస్ డ్రగ్స్‌ని స్వాధీనం చేసుకుని కేసులు దర్యాప్తు చేస్తున్నట్లు టాస్క్ ఫోర్స్, అబ్కారిశాఖ అధికారులు తెలిపారు.

# మునిసిపాల్‌పై గులాబీ జెండా ఎగురవేస్తాం

### బీఆర్ఎస్ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి శ్రీశైల్ రెడ్డి

**తాండూరు జులై 27(జనంసాక్షి) :**
మునిసిపాల్‌పై గులాబీ జెండా ఎగుర వేస్తామని బీఆర్ఎస్ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి శ్రీశైల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో ని మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి నివాసంలో పట్టణ బిఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమా వేశం నిర్వహించారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని, తాండూరు మున్సిపాలిటీని కైవసం చేసుకుంటుందని నాయకులు, కార్యకర్తలు విశ్వాసం వ్యక్తం చేశారు. పట్టణ అధ్యక్షుడు నయీం అపు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి శ్రీశైల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వ వైఫల్యాల గురించి



వివరించారు.రాష్ట్రంలో, తాండూరులో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడానికి బిఆర్ ఎస్ పార్టీ స్థానిక ప్రభుత్వానికి సమయం ఇచ్చింది. ఇంక ఊరుకునేది లేదు. ప్రజల పక్షం వహించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెపుతామన్నారు. తాండూరు పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వివరించారు. సరైన తాగునీరు లేదు, విద్యుత్ సరఫరా అంతంత మాత్రంగా నే ఉందన్నారు.100 శాతం గ్యాస్ సబ్సిడీ లేదన్నారు. అందరికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లేదు.కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ లేవు, తులం బంగారం ఎక్కడా అని ప్రశ్నించారు. ఇసుక మరియు ఎర్ర మట్టి మాఫియాలో, అక్రమ దందాల్లో కాంగ్రెస్ నాయకులు తలమునకలై ప్రజల గోడు పట్టించుకోవడం లేదన్నారు. సరైన రోడ్లు లేవని విమర్శించారు.వీటన్నింటికీ పరిష్కారం మునిసిపాలిటీ మీద గులాబీ జెండా ఎగిరడమే అని వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పట్లోళ్ళ నర్సిములు, శ్రీనివాస్ చారి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, సీనియర్ మహిళా నాయకురాలు, మాజీ ఫ్లోర్ లీడర్ శోభారాణి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సలీం, మాజీ కౌన్సిలర్లు, వార్డ్ అధ్యక్షులు, కార్యదర్శులు, సహాయ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు, వార్డ్ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి దోరశెట్టి సత్యమూర్తి



**తాండూరు జులై 27(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీలో కి దోరశెట్టి సత్యమూర్తి చేరనున్నారు. సోమవారం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సమక్షంలో పెద్ద ఎత్తున తన అనుచరులతో కలిసి చేరనున్నారు. పట్టణంలో ని ఎంపీటీ ఫంక్షన్ హాల్ లో కార్యక్రమం భారీగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరవుతున్నారు.ఈ సందర్భంగా దోర శెట్టి సత్యమూర్తి మాట్లాడుతూ.. బీఎస్పీ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతు న్నట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అనేక సంక్షేమ పథకాలు ప్రారంబిస్తున్నారని ,పథకాలకు ఆకర్షణీయమై పార్టీ లో చేరుతున్నానని వేల్లడించారు. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆద్వర్యంలో నియోజకవర్గ అబివృద్ధి పరుగులు పెడుతుంద న్నారు.కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ మనందరి బాధ్యత

- వనస్థలిపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్





**హయత్ నగర్, జూలై 27 (జనంసాక్షి):** వనస్థలిపురంలోని ఆటోనగర్ నేషనల్ హైవే పైన అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా మానవుల ప్రాణాలకు హాని కలిగించే విధంగా పార్క్ చేసిన 12 లారీ డ్రైవర్ల పైన ఎఫ్ఐఆర్ చేసి, వారి పైన చట్టరీత్య చర్య తీసుకున్నామని వనస్థలిపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్ తెలిపారు. ఇంతకు ముందే చాలా రోడ్డు ప్రమాదాలు జరిగి, అనేక మంది ప్రాణాలు కోల్పోయారని, వికలాం గులు అయ్యారని, హైవే పైన వాహ నాలను పార్క్ చేయకూడదని వారు హెచ్చరించారు. అందరు డ్రైవర్లు వెహి కల్స్‌నులోపల పార్కింగ్ స్థలంలో ఉంచు కోవాలని, రోడ్డు ప్రమాదలను తగ్గిం చాలని వారు కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ మన అందరి బాధ్యతగా తీసుకోవాలని తెలియజేశారు.

## మానవత్వం చాటుకున్న ఆటోడ్రైవరును సన్మానించిన సీఐ శ్రీనాథ్




**శామీర్ పేట (జనంసాక్షి):** ఆటోలో ప్రయాణిస్తున్న ఓ మహిళ తన హ్యాండ్ బ్యాగ్ ను ఆటోలో మర్చిపోయింది. ఇది గమనించిన ఆటో డ్రైవర్ బ్యాగును శామీర్ పేట పోలీసులకు అందజేశాడు. శనివారం సాయంత్రం శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో నంద కిషోర్ కు చెందిన టిఎస్ 36 టిఎ 30 28 నెంబర్ ఆటోలో ఓ మహిళ ప్రయాణించింది. ఆ ఆటోలో ఆ మహిళ తన హ్యాండ్ బ్యాగ్ ను మర్చిపోయి వెళ్ళింది. ఇది గమనించిన ఆటో డ్రైవర్ నంద కిషోర్ ఆ బ్యాగును శామీర్ పేట పోలీస్ లకు అందజేశారు. ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ విచారణ జరిపి అల్వాలకు చెందిన నల్లగళ్ల రాణిదిగా గుర్తించారు. వెంటనే ఆమెకు సమాచారం అందించి ఆదివారం ఆ బ్యాగును ఆమెకు అందజేశారు. బ్యాగును అందించిన నందకిషోర్ ను ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ శాలువాతో సన్మానించి అభినందించాడు. బ్యాగు మర్చిపోయిన మహిళ తన బ్యాగులో విలువైన వస్తువులు, ఫోను, నగదు ఉన్నందున చాలా బాధ పడ్డానని, ఎక్కడ వెతికిన లభించలేదన్నారు. బాధపడుతున్న తరుణంలో పోలీసులు ఫోన్ చేసి బ్యాగు లభించిందని చెప్పడంతో ధైర్యం వచ్చింద న్నారు. తన బ్యాగులో విలువైన వస్తువులు అలాగే ఉండడంతో శామీర్ పేట పోలీసులకు ఆ మహిళ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా శుభప్రద్ పటేల్ జన్మదిన వేడుకలు

- విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి
- భావిగి భద్రేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు
- భక్తులకు అన్నదాన కార్యక్రమం



**తాండూరు జులై 27(జనంసాక్షి):** పట్టణంలో ఘనంగా శుభప్రద పటేల్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఆదివారం తనజన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేటీఆర్ పిలుపుమేరకు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా బీసీ కళాశాల వసతి గృహం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసి, మొక్కలు నాటిన తెలంగాణ రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శుభప్రద్ పటేల్ తదనంతరం భావిగి భద్రేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మరియు



నాయకులు, కార్యకర్తలు ,అభిమానుల ఆధ్వర్యంలో జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాను ప్రసాద్, శ్రీశైలం, లక్ష్మణ్ చారి , సాయి మనోహర్ , గౌస్ , మొయిజ్, చందు పటేల్, రమేష్ గౌడ్ , శ్రీధర్, బాలు యాదవ్, విజయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



### జాతీయ జెండా ఎగురవేసిన కూకట్‌పల్లి

# కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం



**కూకట్‌పల్లి, జూలై 27(జనంసాక్షి):** కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేత కార్యక్రమం ఈరోజు హేమ దుర్గా పార్టీ కార్యాలయంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "సేవాదళ్ ద్వారా ప్రతి నెల చివరి ఆదివారం జాతీయ పతాక ఆవిష్కరణ నిర్వహించడం ఒక సంప్రదాయంగా కొనసాగుతోంది. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం. దేశం మొత్తంగా ఏకంగా ముందుకెళ్లాలి" అని తెలిపారు. పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందనీ, కార్యకర్తలంతా ఈ భావజాల



ంతో సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా, రాష్ట్ర నాయకులు ఎండి వాజిద్ పాషా, జే మధు, బొట్టు శ్రీను, అంజిద్ అలీ, యూసఫ్ పాషా, గౌస్ భాయ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే జిహెచ్ఎంసి మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు వేణు, ఇతర ముఖ్య నాయకులు గంధం రాజు, తూము సంతోష్, అయాజ్, అస్లాం, ఎండి సలీం, శివ చౌదరి తదితరులు హాజరయ్యారు.

# కన్నుల పండగగా నాభిశిల (బొడ్రాయి) మూడవ వార్షికోత్సవం, బోనాలు

- ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**ఇబ్రహీంపట్నం , జూలై 27 (జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలో నాభిశిల (బొడ్రాయి) మూడవ వార్షికోత్సవం, బోనాలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరైయ్యారు. అయన ముందుగా గ్రామంలో గ్రామ పంచాయతీ ముందు కొలువైన సీతల దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాయపోల్ గ్రామంలో గత మూడు సంవత్సరాలనుండి నాభిశిల (బొడ్రాయి) పండుగను నిర్వహిస్తున్నారు. కాగా ఈ పండుగ సందర్భంగా గ్రామంలోకి వివిధ గ్రామాల నుంచి బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సీతల దేవి అమ్మవారికి, మైసమ్మ , పోచమ్మ అమ్మవార్ల



బోనాలను మహిళలు ఎంతో చక్కగా ముస్తాబు చేసి, సంప్రదాయ దుస్తులు ధరించి డప్పు దరువులతో అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, రాష్ట్ర సేవాదళ్ ఉపాధ్యక్షుడు మంకాల దాసు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోదాల శ్రీనివాస్ రెడ్డి, పిట్టల శేఖర్, మూర్తి జంగారెడ్డి, రాములు, ప్రభాకర్ రెడ్డి, రాసురి శ్రీశైలం, బుయ్యి శివశంకర్, ఆర్కె ప్రవీణ్, సికిందర్ రెడ్డి, టోనీ, శ్యామ్లాల్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బోనమెత్తిన కుంట్లూరు -అంగరంగ వైభవంగా బోనాల జాతర





**అబ్దుల్లాపూర్మేట్ మండలం, జూలై 27 (జనంసాక్షి):** అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని కుంట్లూరు గ్రామంలో ఆదివారం బోనాల జాతర అంగరంగ వైభవంగా జరగింది. గ్రామస్తుల అఖండ భక్తిశ్రద్ధల మధ్య కన్నుల పండువగా జరిగిన ఈ బోనాల పండుగ ఆడపడుచుల బోనాల తోరణాలతో మరింత వైభవాన్ని సంతరిం చుకుంది. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సంప్రదాయ వేషధారణలో భక్తులు బోనెలు ఎత్తి ఊరేగింపుగా తీసుకెళ్లారు. దారినలుగు తాళ్లం, డప్పులు, పాటలతో ఊరేగింపు జరగగా, గ్రామ వీధులు సందడిగా మారాయి. స్థానిక యువకులు కళాత్మక ప్రదర్శనలు ఇచ్చారు. చిన్నారుల నుండి వృద్ధుల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో భక్తుల కు ప్రసాదాల పంపిణీ, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువత సంఘాలు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర వహించారు. బోనాల సందర్భంగా గ్రామమంతా ఉత్సవ శోభను సంతరించుకుంది. భక్తుల సందడి, సంగీత వాయిద్యాల గొంతుకలు, అమ్మవారికి చేసిన ఘనమైన అలంకర ణలతో కుంట్లూరు గ్రామం ఆదివారం ఆధ్యాత్మిక రంగులో తులసి తోటగా మారింది.

# సెలెస్టియల్ సినిమాటిక్ స్టూడియోను ప్రారంభించిన శంబిపూర్ కృష్ణ




**నిజాంపేట్ జూలై 27(జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట్ – సారెగూడెం మార్గంలో ఓఆర్ఆర్ రింగ్ రోడ్డు పక్కన నూతనంగా సెలెస్టియల్ సినిమాటిక్ స్టూడియోను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ హాజరై ప్రారంభించారు .ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలను అందించి వారి నుండి మన్నన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత, మాజీ కోఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, దుండిగల్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ కొల్తూరు మల్లేష్ ముదిరాజ్, స్థానిక నాయకులు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై పాదయాత్ర నిర్వహించిన

## కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్ జూలై 27(జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని న్యూ రాజీవ్ గాంధీ నగర్, వాంబే కాలనీ తదితర ప్రాంతాల లో ఆదివారం డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం జగన్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని మౌలిక సమస్యల పరిష్కారం కోసం తాను నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా న్యూ రాజీవ్ గాంధీ నగర్, వాంబే కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, మంజీరా త్రాగునీరు పైప్ లైన్ పనులను వెంటనే చేపట్టడానికి చర్యలు తీసుకుంటాను అన్నారు. వర్షాకాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా మానువల్స్, మురికి గుంతలు ఉన్నచోట జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్, సాయిలు యాదవ్, మురళి, శ్యామ్, మౌనిక, శంకర్, సునీల్ రెడ్డి, సంపత్ రెడ్డి, స్థానిక బస్తి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



**నిజాంపేట్ జులై 27(జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి స్వగ్రామమైన బాచుపల్లి శ్రీ శ్రీ పోచమ్మ , శ్రీ శ్రీ రథమ్మా అమ్మవార్ల బోనాలకు ముఖ్య అతిథులుగా పాల్గొని అనంతరం నిర్వహించిన ఫలహారం బండి కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలు ఎల్లప్పుడు సుఖ: సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరిన రాష్ట్ర చిప్ విప్ శాసన మండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి , డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సరెడ్డి భూపతి రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు

- బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి



**యాచారం, జులై 27 (జనంసాక్షి):** అర్హులైన ప్రతి ఒక్కరు రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని బి.ఎన్. రెడ్డి ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జూలై 25 నుండి ఆగస్టు 10వ తేదీ వరకు అన్ని మండల కేంద్రాలలో కొత్త రేషన్ కార్డులపంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతోకాలంగా కొత్త రేషన్ కార్డులు పంపిణీ కోసం ప్రజలు ఎదురుచూస్తున్న తరుణంలో ఏడు లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడంతో పెద ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ ఉన్న కార్డులలో కుటుంబ సభ్యుల ను జోడించడం లాంటి పనులు ఎప్పటికప్పుడు నిరంతర ప్రక్రియ లాగా ప్రభుత్వం ఏర్పరచటం రేషన్ కార్డు పై ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందించడం పట్ల నిరు పేద ప్రజలు హర్షంవ్యక్తం చేస్తున్నారని అన్నారు.

# బాచుపల్లిలో నల్ల పోచమ్మ అమ్మవారికి బోనాల ప్రత్యేక పూజలు



**నిజాంపేట్ జులై 27(జనంసాక్షి):** కుతుబుల్లాపూర్ నియోజక వర్గం బాచుపల్లి మండల పరిధి బాచుపల్లి గ్రామంలోని నల్లపోచమ్మ దేవాలయం (ఏడుగుళ్ల)లో వైభవంగా అమ్మవారికి వైభవంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు హాజరై అమ్మకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ నల్లపోచమ్మ అమ్మవారి ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు . బాచుపల్లి మండల ప్రజలందరికీ భోనాల పండుగ శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కాసాని సుధాకర్, కాసాని వీరేష్, ఆగం రాజు, బాలాజీ నాయక్, బిఆర్ఎస్ పార్టీ నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, జీహెచ్ఎంసి కార్పొరేటు జగన్, హేమలత సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితోనే దేశ సమగ్రాభివృద్ధి

- వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి



**వికారాబాద్ జులై 27, (జనంసాక్షి):** వికారాబాద్ భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం నాడు వికారాబాద్ పట్టణంలోని వివిధ కాలనీ వాసులు నరేంద్రమోడీ 11 సంవత్సరాల పాలనలో చేసిన అభివృ ద్ధి పనులు, దేశ రక్షణకు సమగ్రత, ఆర్థిక వ్యవస్థ వంటి పలు అభివృద్ధి పనులకు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలో పనిచేయుటకు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వీరేశం, ఉదయ్, ఆనంద్ కుమార్, సిద్ధిరాములు, నరసి ంహులు, రామయ్య గూడా ముచ్చర్ల ప్రవీణ్ రెడ్డి చొరవతో బిజెపి పార్టీలో చేరడం జరిగింది. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ జూలై 27 (జనంసాక్షి):** బోనాల ఉత్సవాలలో భాగంగా నేడు ఉప్పల్ నియోజకవర్గం ఉప్పల్ డివిజన్‌లోని పలు దేవాలయాలలో ,న్యూ శాంతి నగర్ ఉప్పలమ్మ అమ్మవారి ఆలయం ,పద్మావతి కాలనీ పోచమ్మ దేవాలయం, భరత్ నగర్ మాల్ మైసమ్మ దేవాలయం ,సెవెన్ హిల్స్ కాలనీ రేణుక ఎల్లమ్మ దేవాలయలో ,అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గోన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి అమ్మవారుల కృప కటాక్షాలు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆయన అన్నారు.

# ఉప్పల్ బోనాల పండుగలో ఎమ్మెల్యే బండారి



**ఉప్పల్ జూలై 27 (జనంసాక్షి):** చిలుకనగర్, ఉప్పల్ డివిజన్‌లో జరిగిన బోనాల పండుగ సందర్భంగా పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓయూలో బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సుల పరీక్షల ఫలితాల విడుదల




**ఉప్పల్ జూలై 27 (జనంసాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సుల పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్‌ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ ఎంఆర్ఎ, ఎల్డీ, హెచ్ఐ, ఏఎస్ఈ తదితర కోర్సుల మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ అధికారిక వెబ్సైట్ Www.osmania.ac.inలో చూసుకోవచ్చన్నారు.

## మత్తడి దూకిన ఏర్పుమళ్ళ కాకరవాణి ప్రాజెక్టు



**బొంరాస్ పేట,జూలై 27(జనంసాక్షి):** మండల పరిధిలోని ఏర్పుమళ్ళ గ్రామ శివారులోని కాకరవాణి ప్రాజెక్టు జలకళను సంతరించుకుంది.దోమ పెద్ద చెరువు అలుగు పారడంతో దిగువకు భారీగా వరద నీరు వచ్చి చేరడంతో ఆదివారం ప్రాజెక్టు మత్తడి దూకింది. ప్రాజెక్టు నిండుకుండలా మారడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వరద నీరు బొంరాస్ పేట చెరువులోకి ఏటి కాలువ ద్వారా వచ్చి చేరుతుంది.

## నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరుస్తా

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ జూలై 27 (జనంసాక్షి):** నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను దశలవారికి అభివృద్ధి పరుస్తామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. ఆదివారం కొంపల్లి మున్సిపాలిటీ బ్యాంక్ కాలనీ వాసులు ఎమ్మెల్యేను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని మౌలిక సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత 12 సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను కోట్లాది రూపాయల నిధులను వెచ్చించి అభివృద్ధి పరిచినట్లు తెలిపారు. బ్యాంకు కాలనీ అభివృద్ధికి తన వంతుకృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కిట్టు, ప్రవీణ్, అభిలాష్, కె.వి.ఆర్, రామభద్ర, పాల్గొన్నారు.



**నిజాంపేట్ (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి స్వగ్రామమైన బాచుపల్లి శ్రీశ్రీ పోచమ్మ , శ్రీ శీ రథమ్మా అమ్మవార్ల బోనాలకు ముఖ్య అతిథులుగా పాల్గొని అనంతరం నిర్వహించిన ఫలహారం బండి కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలు ఎల్లప్పుడు సుఖ: సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరిన రాష్ట్ర చిప్ విప్ శాసన మండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి , డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ టీపీసీ సీ ప్రధాన కార్యదర్శి నర్సరెడ్డి భూపతి రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొ రేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి గార్లు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సమయాల్లో అందని 108 అంబులెన్స్ సేవలు

- అందుబాటులో లేని అంబులెన్స్
- ప్రమాదం జరిగిందని ఫోన్ చేస్తే స్పందించని సిబ్బంది
- ప్రయివేట్ వాహనం చూసుకోవాలని ఉచిత సలహా
- ప్రయివేట్ అంబులెన్సులో ఉస్మానియాకు తరలింపు
- **108 సేవలపై బాధితురాలి బంధువులు అసహనం**






**వికారాబాద్ జులై 27, (జనంసాక్షి) :** వికారాబాద్ రైల్వే స్టేషన్‌లో పాతతాం దూర్‌కు చెందిన జెట్టిపాగ అనసూయ కూలి పని చేసుకునే మహిళా శనివారం నాడు సాయంత్రం సమయంలో కూలి పనులు ముగించుకొని వికారాబాద్ రైల్వే స్టేషన్లో నిలిచి ఉన్న గూడ్స్ రైలు కింది నుండి దాటుతుండగా హఠాత్తుగా రైలు కదిలి రెండు కాళ్లు నుజ్జు నుజ్జు అయ్యాయి, ప్రమాద స్థలానికి చేరుకున్న కానిస్టేబుల్ ప్రమాద తీవ్రతను గుర్తించి వెంటనే 108కు కాల్ చేయగా వికారా బాద్ ప్రాంతంలో అంబులెన్స్ నిర్వాహకులకు కాల్ కలిపారు ఫోన్లో మాట్లాడిన అంబులెన్స్ నిర్వాహకుడు తాము అందుబాటులో లేమని ప్రైవేట్ వాహనంలో తీసుకెళ్లామని కానిస్టేబుల్ కు సూచించగా రైల్వే స్టేషన్ నుండి ఆటోలో రాజీవ్ నగర్ లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు సీరియస్ ఉండడంతో మళ్లీ అంబులెన్స్ కు కాల్ చేయగా ముందు మాదిరిగానే అదే సమాధానం అంబు లెన్స్ నిర్వాహకుల నుండి రాకపోవడంతో ప్రైవేట్ అంబులెన్స్‌లో ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు, 108 సేవలపై పెషేంట్ బంధువులు ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తూ అత్యవసర సమయంలో సేవలు అందించాల్సిన 108 నిర్వాహకుల తీరు బాధాకరమని ఇలాంటి పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకునేలా ఉండాలన్నారు. విన్న పలువురు ఈ మధ్య కాలంలో 108 సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రభుత్వం వాహనాల యొక్క మెయింటెనెన్స్ చేస్తున్నారో లేదో అన్నట్టుగా ప్రభుత్వాన్ని విమర్శిం చుకుంటున్నారు.

## ముఖ్యమంత్రిపై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

# అనుచిత వ్యాఖ్యలపై దుండిగల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**నిజాంపేట్ జూలై 27(జనంసాక్షి):** హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఇష్టానుసారంగా మాట్లాడి ప్రజల కాంగ్రెస్ నాయకుల కార్యకర్తల మనోభావాలు దెబ్బతినే విధంగా ఉన్నాయని, వెంటనే ముఖ్యమంత్రి కి బహిరంగ క్షమాపణ తెలుపాలని రాష్ట్ర టీపీసీసీ క్యాంపెనింగ్ కమిటీ మెంబర్ లద్ధిపీర్ల నర్సింగ్ రావు గౌడ్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం నర్సింగ్ రావు గౌడ్ నేతృత్వంలో దుండిగల్ పోలీస్ స్టేషన్ సీఐకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ మంత్రి చేసిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని ఆ కేసు విషయం బట్టబయలై ఇటీవల అరెస్టుల వరకు కొనసాగుతున్న సందర్భంలో దాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం కల్వకుంట్ల వారి మెప్పు పొందడానికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోన్ టాపింగ్ లకు పాల్పడుతున్నారని తెలపడం సిగ్గుచేటని తెలిపారు. ముఖ్యమంత్రిపై చేసిన వ్యాఖ్యలు దొంగే దొంగ దొంగ అనే చందంగా ఉందని, అందరి ఫోన్ టాపింగులు చేసి కేసులు ఎదుర్కొంటున్న వారెవరో ప్రజలకు తెలుసునని తెలిపారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బురద జల్లే కార్యక్రమాలు మానుకోవాలని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ముఖ్యమంత్రిపై నోటికొచ్చినట్లు చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల క్షమాపణ తెలపాలని. లేనిచో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంఘటితంగా క్షమాపణలు తెలిపే వరకు పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, జక్కుల మల్లేష్, సిరిగాళ్ల బాబు పాల్గొన్నారు.

## చంచల్ గూడా జైలు నుండి విద్యార్థినేత జంగయ్య విడుదల



**వికారాబాద్ జులై 27, (జనంసాక్షి):** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం బిఆర్ఎస్ పార్టీ పైన అసత్య ప్రచారాలను చేస్తున్నారని ఓ న్యూస్ ఛానెల్ కార్యాలయంపై నిరసన కార్యక్రమంలో అరెస్టు అయ్యి 22 రోజుల తర్వాత చంచల్ గూడ జైలు నుండి బెయిల్ పై విడుదలైన టిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి వికారాబాద్ కు చెందిన విద్యార్థి నేత జంగయ్య, కు చంచల్ గూడ జైలు వద్ద స్వాగతం పలికిన, టిఆర్ఎస్వి అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర బృందం, పార్టీ నాయకులు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి జంగయ్య మాట్లాడుతూ న్యూస్, యూట్యూబ్ ఛానల్లు బిఆర్ఎస్ పార్టీ పైన కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు పైన అసత్య ప్రచారాలు ఆపకపోతే మళ్లీ ప్రతిదాడులు జరుగుతాయన్నారు,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల పై టెలికాస్ట్ చేయండని విద్యార్థులకు ఇస్తామన్న రెండు లక్షల ఉద్యోగాల గురించి స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్ , గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ వల్ల మృత్యువాత పడ్డ విద్యార్థుల గురించి చానల్లో ప్రత్యేక కార్యక్రమాలు టెలికాస్ట్ చేయండంటూ ప్రజల సెంట్రిక్‌గా చర్చ చేయాలని ధోరణి మార్చుకొని వ్యవహరించాలని అన్నారు.

## ఉచిత న్యాయ సహాయ శిబిరం విజయవంతం



**కూకట్ పల్లి జులై 27, (జనంసాక్షి):** వివి లా అసోసియేషన్ , లీగల్ క్రాఫ్ట్ ఆధ్వర్యంలో, వివేక్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో జూలై 27, ఆదివారం ఉదయం 9 గంటలకు వివేక్‌నగర్ కమ్యూనిటీ హాల్, కూకట్‌పల్లిలో ఉచిత న్యాయ శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో పౌర, క్రిమినల్, కుటుంబ, ఆస్తి, మహిళల హక్కులు, వృద్ధుల పరిరక్షణపై న్యాయ సలహాలు ఉచితంగా అందించబడ్డాయి. సుప్రీంకోర్టు న్యాయవాది హర్షితా, హైకోర్టు న్యాయవాదులు విజిత్ వర్మ, శ్రీనివాస్, కృష్ణమోహన్, శివ, భారతి, క్రాంతి న్యాయ సేవలందించారు.విజిత్ వర్మ మాట్లాడుతూ – “ఇలాంటివి ప్రతి నెల నిర్వహిస్తాం, సామర్థ్యం లేని వారికి ఇది దోహదపడుతుంది” అని పేర్కొన్నారు. వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ముత్యపాక శ్రీను ఈ కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. వినోద్ గౌడ్, సుధ, శ్రీకాంత్ జుకం టి పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డుల కోసం

## ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ యాచారం మండల కార్యదర్శి రావుల మహేందర్



**యాచారం, జులై 27 (జనంసాక్షి):** నూతన రేషన్ కార్డుల కోసం అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని యాచారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రావుల మహేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంతోకాలంగా కొత్త రేషన్ కార్డులు పంపిణీ కోసం ప్రజలు ఎదురుచూస్తున్న తరుణంలో ఏడులక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు.

# “యువత” రాజకీయాల్లోకి రావాలి

- బోడుప్పల్లో 336వ వారం అంబేద్కర్ కు జ్ఞానమాల
- స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50% రిజర్వేషన్ ఇవ్వాలి
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య




**బోడుప్పల్ (జనంసాక్షి):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 336వ ఆదివారం జ్ఞానమాల ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశం మన భారతదేశం అని, యువశక్తి తలుచుకుంటే దేశం తలరాతనే మార్చగలరని, దేశ భవిష్యత్తును మార్చడానికి,నేటి స్వార్థపూరిత, అవినీతి రాజకీయాలను అంత మొందించేయకు యువత రాజకీయాల్లోకి రావాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మేధావులు, యువకులు పోటీ చేసి పారదర్శక పరిపాలనందించినప్పుడే దేశ ఉపరేఖలు మారుతాయని నత్తి మైసయ్య యువతకు పిలుపునిచ్చారు. అదేవిధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో చెప్పినట్లు రాజకీయాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు తప్పనిసరిగా కల్పించాలని,అప్పుడే బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతాయని ఆ దిశగా ప్రభుత్వాలు కృషి చేయాలని నత్తి మైసయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య,రాపోలు శ్రీరాములు, దుద్దేలరామస్వామి ముదిరాజ్, గరుగుల యాకయ్య,శ్రీరాముల జ్ఞానేశ్వర్,యేసు రాజు,చిన్న దుర్గయ్య,చిల్లఅంజయ్య, సవర పు బయన్న,కొండయ్య,భాస్కర్, దుద్దేల రామస్వామి ముదిరాజ్, రాపోలు శ్రీరాములు, గరుగుల యాకయ్య,చిల్ల అంజయ్య, బెక్కం శివ,సవరపు బయన్న పాల్గొన్నారు.

# బోడుప్పల్‌లో ఘనంగా బీరప్ప బోనాలు



**బోడుప్పల్ (జనంసాక్షి):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీలో కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప బోనాలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళలు బోన మెత్తి ఊరేగింపు నిర్వహించారు. బోనాల ఊరేగింపులో ఓగ్గు కళాకా రులు డోలు వాయిద్యాల నడుమ శివసత్తుల పూనకాలు, పోతురాజు ల విన్యాసాలు, యువకుల కేరింతలు చూపరులను ఎంతగా నో ఆకట్టుకున్నాయి.అనంతరం శ్రావణ మాసంలో కురుమ సంప్రదాయ మైన పసరు పిల్లలను అమ్మవారికి సమర్పించారు. తెలంగాణలో సంప్రదాయాలకు పుట్టినిల్లన్నారు .పిల్లపాపలు చల్లగుం డాలని మొక్కులు తీర్చుకున్నారు.బీరప్ప స్వామికి భక్తి శ్రద్ధలతో భక్తులు, ప్రజాప్రతినిధులు పూజలు నిర్వహించారు .కోరిన కోర్కెలు తీర్చాలని మొక్కులు సమర్పించుకున్నారు .ఈకార్యక్రమంలో పెద్ద కురుమ వాసూరి రాము కురుమ,సారి కురుమ సానికె శశికుమార్ కురుమ,కురుమ సంఘం అధ్యక్షుడు జెన్నె దర్మయ్య కురుమ,ప్రధాన కార్యదర్శి మరాటి మల్లేష్ కురుమ,వర్కింగ్ ప్రెసిడెంట్ మైల నర్సిం హ్మ కురుమ, కాంగ్రెస్ యువ నాయకుడు జెన్నె రాజు బీరప్ప కురుమ ,జోగు మల్లయ్య కురుమ ,బెల్లపూరి మధు కురుమ,మరాటి మత్స్యగి రి కురుమ, జోగు సుధాకర్ కురుమ ,మాల్ల కృష్ణ కురుమ,బడికె సోములు కురుమ,వాసూరి యాదగిరి కురుమ,కాటం స్వామి కురు మ,నకిర్త సోములు కురుమ, సోమరాజ్ కురుమ,సానికె యాదగిరి కురుమ,కురుమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# హిందు వాహిని జిల్లా ఉపాధ్యక్షులుగా

- సాయి గణేష్



**పరిగి జులై 27 (జనంసాక్షి) :** వికారాబాద్ (అనంతగిరి)జిల్లా హిందు వాహిని ఉపాధ్యక్షు లుగా పరిగి ప్రాంతానికి చెందిన సాయి గణేష్ నియమితులయ్యారు. శనివారం తాండూర్ పట్టణం లో హిందు వాహిని ప్రాంత ప్రముఖుల సమావేశంలో సాయిగణేష్‌ని జిల్లా ఉపాధ్యక్షు లుగా నియమించారు. ఈ ఆయన మాట్లాడు తూ ధర్మం కోసం మరింత కృషిధర్మ పరిరక్షణ కోసం ఏమైనా చేస్తానని అన్నారు. ప్రతిక్షణం ధర్మసేవలో నిమగ్నమై ఉంటానని అన్నారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఉషోదయ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు



**కుత్బుల్లాపూర్ జులై 27 (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని ఉషోదయ కాలనీ ఫేస్ శ్రీ సోషల్ అండ్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ కమిటీ సభ్యులు ఆదివారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న పలు ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ప్రధాన రహదారికి ఇరువైపులా ఫుట్‌పాత్ నిర్మాణం చేపట్టాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ సంక్షేమ సంఘాలు ప్రజాప్రతినిధులకు, ప్రజలకు మధ్య వారధిగా ఉండాలని సూచించారు. కాలనీ నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులు రవికాంత్, లోవ కుమార్, వెంకన్న, ఎండి జమీల్, రఘుపతి రెడ్డి, ఉపేందర్ రెడ్డి, సురేష్ కుమార్, ఎండి సోమియావుద్దీన్, సూర్య మౌళి రెడ్డి, వెంకటేష్, రవీంద్రారెడ్డి, మాణికంఠ, గణేష్ గౌడ్, మహిళా కార్యదర్శి దివ్య రెడ్డి, అనిత, నరసింహ చారి, ఆర్ సతీష్, ధర్మరాజు, మారుతి నాయుడు, నాగేశ్వరరావు, ఆంజనేయులు, సత్యనారాయణ, ప్రవీణ్, తులసి రామ్, వంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గత పాలకుల నిర్లక్ష్యంతోనే ధ్వంసమైన బ్రిడ్జి

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు జులై 27(జనంసాక్షి):** రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన ఏ బ్రిడ్జి అయినా, ఏ ప్రాజెక్ట్ అయినా వారి కళ్ళ ముందే కుంగిపోవడం వాళ్ళ పనితనానికి నిదర్శనమని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు.ఆదివారం కాగ్నా నదిపై ధ్వంసమైన బ్రిడ్జ్ ని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పరిశీలి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గంలో కాగ్నా నదిపై నిర్మించిన ప్రధాన బ్రిడ్జి కేవలం మూడు సంవత్సరాలోపే కుంగిపోవడం అనేది గత పాలకులకు ప్రజలపై కాదు కమీషన్లపై ఎంత శ్రద్ధ ఉందో అర్థమవుతుందని అన్నారు. త్వరలోనే బ్రిడ్జి నిర్మాణం పై పూర్తి విచారణ చేసి ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు..ఎమ్మెల్యే వెంబడి తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ,,స్థానిక నాయకులు ఉన్నారు.

# నాసిరకం పనులపై కన్నెర్ర చేసిన కాంగ్రెస్ నేతబుయ్యని శ్రీనివాస్ రెడ్డి

- నాసిరకం పనులపై ఘాటుగా స్పందించిన వైనం
- కాంగ్రెస్ నేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



**తాండూరు జులై 27 (జనంసాక్షి):** తాండూర్ నియోజకవర్గంలోని తాండూర్–కొడంగల్ ప్రధాన రహదారిలోని కాగ్నా వంతెన పరిస్థితిని కాంగ్రెస్ సీనియర్ నేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్య పాలనను తీవ్రంగా ఎండగట్టారు.కమిషన్ల కోసం నిర్మాణాల పేరుతో చేసిన నాటకాలు ప్రజల ప్రాణాలను ముప్పులోకి నెట్టాయి. వంతెన యొక్క నాసిరకం పనుల ఫలితంగా ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.వంతెన నిర్మాణంలో కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని, కంక్రీటు పనులు తక్కువ బలంతో జరిగాయని, కాలమ్‌లు బలహీనంగా ఉన్నాయని ఆయన గుర్తించారు. వరదల సమయంలో వంతెన నిర్మాణ స్థిరత్వంపై తీవ్ర సందేహాలు ఉన్నట్లు తెలిపారు.అంతేకాదు, తాండూర్ – పెద్దేముల్ రహదారిలో గాజీపూర్ వంతెన కూడా ఇదే స్థితిలో ఉండటం దిగ్భ్రాంతికరమని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలకు సంబంధించి వ్యవహరిస్తూ ఈ స్థాయి లో నిర్లక్ష్యం చూపడం ఎంత ప్రమాదకరమో నచ్చజెప్పారు.ప్రజా ధనాన్ని దోచు కునే అట్టడుగు పాలనకు గత ప్రభుత్వం నిలువెత్తు ఉదాహరణ. ఇటువంటి అవినీతిపూరిత పనులకు బాధ్యులైన వారిపై విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల భద్రతపై రాజీ పడే హక్కు ఎవరికీ లేదని బుయ్యని శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.ఆయన వెంట నాయకులు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# చెంగిచర్లలో ఘనంగా బోనాల పండుగ





**బోడుప్పల్ జులై 27(జనంసాక్షి):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచర్లలో బోనాల పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా, గ్రామస్తులు పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. బోనాల జాతర సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగి చర్ల లో శ్రీశ్రీశ్రీ కొండ పోచమ్మ మరియు నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శిం చుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచా ర్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ , బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ లతో పాటు బోడుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి , బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ , మాజీ కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్ ,సుమన్ నాయక్ , బింగి జంగయ్య యాదవ్ ,రాసాల వెంకటేష్ యాదవ్ , కొత్త ప్రభాకర్ గౌడ్ , రంగ బ్రహ్మన్న , దానగళ్ల యాదగిరి, కొత్త సుశాంత్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# ఈత మొక్కలు నాటిన గౌడ సంఘం సభ్యులు



**శామీర్ పేట (జనంసాక్షి):** శామీర్ పేట్‌లో ఈత మొక్కలను గౌడ సంఘం ఆధ్వర్య ంలో పెద్ద ఎత్తున నాటారు. మండల కేంద్రం శామీర్ పేట గౌడ సంఘానికి ఎక్సై జ్ శాఖ వారు ఈత మొక్కలను అందజేయగా ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్య ంలో నాటారు. ఎక్సై శాఖ ఆధ్వర్యంలో శామీర్ పేట గౌడ సంఘానికి 300 మొక్క లు అందజేయగా ఆ మొక్కలను శామీర్ పేట పెద్ద చెరువు కాల్వ గట్టుపై సంఘం సభ్యులు నాటారు. ఈత మొక్కలు అందజేసిన ఎక్సైజ్ శాఖ అధికారులకు శామీర్ పేట గౌడ సంఘం సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో గౌడ సంఘం సభ్యులు నరేష్, శేఖర్‌లు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సత్తా చాటాలి

- మాజీ ఎంపీపీ బాలేశ్వర గుప్తా



**తాండూరు జులై 27(జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సత్తా చాటాలని మాజీ ఎంపీపీ బాలేశ్వర గుప్తా పేర్కొన్నారు. ఆదివారం బాలాజీ ఫంక్షన్ హాల్‌లో శివకుమార్ అధ్యక్షుతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలేష్ గుప్తా మాట్లాడుతూ బూత్ స్థాయి నుండి కార్యకర్తలు కేంద్ర సంక్షేమ పథకాలు ప్రజల్లో తీసుకెళ్లి గతంలో ఎంపీ అభ్యర్థిని ఏ విధంగా గెలిపించుకున్నారు. అదేవిధంగా జెడ్పిటిసి ఎంపీటీసీ స్థానాలు కైవసం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్టాధితిగా తాండూరు పట్టణ మాజీ అధ్యక్షులు గోరపల్లి సుదర్శన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఏం రమేష్, కాశీనాథ్ మాజీ సర్పంచ్లు రమేష్ గౌడ్ , భాజరప్ప , సీనియర్ నాయకులు రామ్య నాయక్ వెంకటేశం, బూదేవప్ప తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్‌లో అంగరంగ వైభవంగా బోనాల పండగ

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, జులై 27 (జనంసాక్షి):** హయత్ నగర్ గ్రామం, డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీ, గ్రీమ్ వుడ్ కాలనీ, పరమేశ్వరి కాలనీ, బంజారా కాలనీ, కట్ట మైసమ్మ కాలనీ, అనుమగల్, బృందవాన్ కాలనీ లలో బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి ఆలయాల వద్ద బోనాలు, పోతారాజుల విన్యాసాలు, తొట్టెల ఊరేగింపుతో అంగరంగ వైభవంగా నిర్వహించిన బోనాల పండుగలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలందరిని సుఖ సంతో షాలు, ఆయురారోగ్యాలతో దీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీవాసులు, మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, పారంద మహేష్, సంఘీ అశోక్, ఆకులఅరుణ్, ఎర్రప్రేమ్, పాల్గొన్నారు.



కాప్రా(జనంసాక్షి): కాప్రా డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మాజీ బీసీ సెల్ అధ్యక్షుడు మచ్చ కొండల గౌడ్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి కొండలు గౌడ్ ను శాలువాతో సన్మానం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బద్రుద్దీన్, రేగళ్ల సతీష్ రెడ్డి, నంగునూరు మహేష్, ప్రవీణ్, కొప్పుల కుమార్, నవీన్ గౌడ్, కుమారస్వామి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## సంచారులకు "స్కై" తోడు

- విజయవంతంగా 281వ అన్నదాన కార్యక్రమం

**హైదరాబాద్, జూలై 27 (జనంసాక్షి):** గత కొన్ని సంవత్సరాలుగా నిరంతర సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న స్కై ఫౌండేషన్ తన కర్తవ్యాన్ని నిర్విఘ్నంగా నిర్వర్తిస్తుంది. ప్రతివారం ఏదో ఒక సేవా కార్యక్రమాన్ని చేపడుతూ నిరాశ్రయులు, సంచార జాతుల ఆకలి తీర్చేందుకు కృషి చేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో రోడ్ల ప్రక్కన ఫుట్ పాత్ మీద జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులు, సంచార జాతుల వారిని గుర్తించి ఆదివారం 281వ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ వై.సంజీవ కుమార్ మాట్లాడుతూ.. ఆకలి దప్పుల నుంచి పురుడు పోసుకున్నదే స్కై ఫౌండేషన్ అని, అందుకే ప్రతివారం కొంత మంది ఆకలి





తీర్చాలని నడుం బిగించిందని అన్నారు. దాతల సహకారం లేకపోయినా తమ శక్తి మేరకు అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నామని, అదేవిధంగా దుస్తుల పంపిణీ కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వాలు ఇలాంటివారిని గుర్తించి స్వయం ఉపాధివైపు ప్రోత్సహించాలని, కుటీర పరిశ్రమల ద్వారా వాళ్ల కాళ్లపై వాళ్లు నిలబడేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌం డేషన్ వైస్ ప్రెసిడెంట్ పావని.ఓ, సేవసభ్యులు పాల్గొన్నారు.



## రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్ జూలై 27 (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరి గుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుమ్ నగర్‌లో శ్రీ మల్లన్న ఆలయంలో రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలే కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు జైహింద్, గూడ సంతోష్, నర్సింగ్, ప్రేమ్, ఆలే కమిటీ సభ్యులు సుజిత్ కుమార్, కిషన్, భాస్కర్, ఎలేందర్, సురేష్, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## బోనమెత్తిన మాజీ జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం , జూలై 27 (జనంసాక్షి):** ఆదిభట్లలో పోచమ్మ బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. అమ్మవారికి బోనం సమర్పించిన మాజీ జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి ఈ సందర్భంగా మర్రి నిత్య నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ దేవత శ్రీ శ్రీ పోచమ్మ అమ్మవారి చల్లని దీవెనలతో ప్రజలందరూ పాడి పంటలతో అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా సుఖశాంతులతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల గ్రామ ప్రజలు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కాప్రా(జనంసాక్షి): భోజనం ప్రియులకు రుచికరమైన ఆహారం అందించి వారి మనలను పొందాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఈసీఐఎల్ కమలానగర్లో ఏర్పాటు చేసిన టిఫిన్ టైమ్ ను మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాఘవ రెడ్డి, దత్తు, రాజు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుమార స్వామి, వంజరి ప్రవీణ్, రాజు, హెూటల్ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు సమృద్ధిగా కురవాలని వరుణ యాగం



**రాజేంద్రనగర్, జూలై28 (జనంసాక్షి):** వర్షాలు సమృద్ధిగా కురవాలని రాష్ట్ర సస్యశ్యామలంగా కావాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధం గూడ కెకె నగర్‌లో ఆదివారం ఉదయం కాలనీ వాసులు వైభవంగా వరుణ యాగం నిర్వహించారు. ఈ వరుణ యాగానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రావుకోళ్ళ మాలతి నాగరాజు హాజరై శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో రాధాకృష్ణ, నాగేశ్, గిరిబాబు, రాజశేఖర్ రెడ్డిలు వరుణ యాగం పూజలో ఉన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు



**తాండూరు జులై 27(జనంసాక్షి):** పట్టణంలో ని పైలట్ రోహిత్ రెడ్డి నివాసంలో ఆదివారం తాండూరు పట్టణ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నరుకుల నరేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి పి శ్రీశైలం రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు మండల పార్టీ అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి శాలువతో సత్కరించారు .జనహృదయ నేత నరుకుల నరేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నయన్ అప్పు, బషీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సలీం ,పట్టణ మైనార్టీ ప్రెసిడెంట్ మొహమ్మద్ యునిస్, ఇంతియాస్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు నీలం మధు ముదిరాజ్ కు ఆహ్వానం



**కొడంగల్ ,జులై 27(జనంసాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలో రెడ్డి బాసి రెడ్డి గార్డెన్‌లో బీసీ డీ నుండి బీసీ.ఎ .కు మార్చాలని వచ్చే నెల03న బీసీ ముదిరాజ్‌ల భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా ముదిరాజ్ జాతి ముద్దుబిడ్డ నీలం మధు ముదిరాజ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలు వాతో సన్మానించి ఆహ్వానించినట్లు నియోజకవర్గ ముదిరాజ్ సంఘం నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కోట్ల హనుమంతు, మడిగే శ్రీని వాస్, అడ్వకేట్ వెంకటయ్య, కూర వెంకటయ్య,బాలురాజు, తోక ఆశప్ప, గుండాల నర్సప్ప, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించాలి

- తెలంగాణ ఉన్నత విద్యామండలి కార్యదర్శి శ్రీరామ్ వెంకటేష్




**మొయినాబాద్ జూలై 27 (జనంసాక్షి):** ఇంజనీరింగ్ పట్టాలు పొందిన విద్యార్థులు ఉద్యోగాలతో పాటు సమాజ సేవలో పాలుపంచుకోవాలని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తెలంగాణ ఉన్నత విద్యామండలి కార్యదర్శి శ్రీరామ్ వెంకటేష్ పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ సమీపంలో గల విద్యాజ్యోతి ఇంజనీరింగ్ కళాశాల 23వ గ్రాడ్యుయేషన్ డేను కళాశాల చైర్మన్ వల్లా రాజేశ్వర్రెడ్డి ఆధ్వర్యంలో మనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉన్నత విద్యామండలి కార్యదర్శి శ్రీరామ్వెంకటేష్ పాల్గొని జ్యోతిప్రజ్వాలన చేసి ఉన్నత విద్య పూర్తి చేసిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, వట్టాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యమీకు బంగారు భవిష్యత్తు ఇస్తుందని సూచించారు. మంచి ఉద్యోగాలతో స్థిరపడుతూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా తల్లిదండ్రులతో పాటు గురువులను ఎన్నటికి మరచిపోవద్దని తెలిపారు. ఉన్నత విద్య అభ్యసించిన వారికి మెరుగైన ఉద్యోగాలు ఉన్నాయని మంచి ఉద్యోగాలను ఎంచుకున్నప్పుడే మీ భవిష్యత్తును మీరు ఎంచుకున్నవారు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో అకాడామిక్ డీన్ డాక్టర్ పద్మజ, సీనియర్ అకాడామిక్ అధికారి జి.శ్రీలత, సీనియర్ అడ్మినిస్ట్రేషన్ అధికారి వెంకటాచలం, సత్యనారాయణ, హెచ్చడీలు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ బీఎస్ఎన్ఎల్ కాలనీలో మోడర్న్ డైరీ పార్లర్‌ను ప్రారంభించిన

- తుంగతుర్తి రవి




**బోడుప్పల్ జూలై 27 (జనంసాక్షి):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బీఎస్ఎన్ఎల్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన మోడర్న్ డైరీ పార్లర్ ఫీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి ముఖ్య అథిదిగా పాల్గొని ప్రారంభించారు..ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ పాల ఉత్పత్తులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. నాణ్యమైన పాలు, పాల ఉత్పత్తులు అందుబాటులోకి రావడం ఆరోగ్యకర సమాజానికి బలాన్ని ఇస్తుంది. ఈ డైరీ పార్లర్ లాంటి చిన్న స్థాయి వ్యాపారాలు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడమే కాక, ఆర్థికంగా ఆత్మనిర్భరత దిశగా ముందడుగులు వేయించగలవు,స్థానిక యువతను ప్రోత్సహిస్తూ, చిన్న వ్యాపారాల ద్వారా సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లర్ యజమాని సుధాకర్ మోహన్ కుమార్,మహేష్, మల్లేష్,తిరుమలేష్,అరుణ్, సంగ్రామ్, స్థానికులు,పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## దోమ నూతన ఎస్సైగా వసంత్



**దోమ జులై 27(జనంసాక్షి):** దోమ నూతన ఎస్సైగా ఆదివారం వసంత్ బాధ్యతలు స్వీకరిం చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్సై ఆనంద్ కుమార్ వికారాబాద్ వీఆర్ కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వసంత్ బాధ్యతలు చేపట్టారు. నూతన ఎస్సై మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదులకు సమన్వయం అందిస్తానని తెలిపారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు కొలుకుల జైహింద్



**కుత్బుల్లాపూర్ జులై 27 (జనంసాక్షి) :** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుం నగర్ లోని శ్రీ శ్రీ మల్లన్న స్వామి ఆలయంల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకులు కొలుకుల జైహింద్ ముఖ్యఅతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లన్న స్వామి ఆలయనిర్వహకులకు అభినందనలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## త్వరలో బెల్కటూర్ బ్రిడ్జి అందుబాటులోకి

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు జులై 27(జనంసాక్షి):** గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా తాండూర్ మండలంలో నిర్మాణంలో ఉన్న బెల్కటూర్ బ్రిడ్జి వద్ద రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో ఆదివారం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి బెల్కెటూర్ బ్రిడ్జి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంబదిత అధికారులతో మాట్లాడి త్వరలో బ్రిడ్జి పనులు పూర్తి చేసి అందుబాటులోకి వచ్చే విధంగా వేగంగా పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు.

## పేదలకు అండగా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి



**మర్పల్లి జూలై 27 (జనంసాక్షి):** నిరుపేదలకు అండగా భారత రాష్ట్ర సమితి మర్పల్లి మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి నేనున్నానంటూ ఆర్థిక సహాయం. ఆదివారం మర్పల్లి మండల పరిధిలోని కల్కొడా గ్రామానికి చెందిన చింతల గిరి లక్ష్మి మరణించింది. ఈ విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అంత్యక్రియల నిమిత్తం 5000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపడం జరిగింది. పంపిన నగదును గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు వారి కుటుంబానికి పరామర్శించి కుటుంబ సభ్యులకు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివకుమార్, పసుల వెంకటేశం, యూనుస్, బోయిని రాము, పెద్దేముల్ శ్రీనివాస్, ఎర్రగొల్ల శ్రీనివాస్, సుంకి బాలరాజు, చెక్క రాములు, డావులు, లాలూ, పక్కిరి ఇబ్రహీం, డప్పు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ నూతన సీఐ గురువయ్యను సన్మానించిన చాట్లపల్లి నర్సింగ్ రావు




**శామీర్ పేట్ (జనంసాక్షి):** శామీర్ పేట మండలం తుర్కపల్లి జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా విచ్చేసిన సిఐ గురవయ్యను శామీర్ పేట్ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చాట్లపల్లి నర్సిం గరావు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘటాల ఊరేగింపులో పాల్గొన్న

- వజ్రేష్ యాదవ్



**బోడుప్పల్ (జనంసాక్షి):** బోనాల పండుగను పురస్కరించుకుని బోడుప్పల్ లో మాజీ ఎంపీటీసి సభ్యులు దేవరకొండ వీరాచారి అద్వర్యంలో నిర్వహించిన ఘటాల ఊరేగింపు కార్యక్రమంలో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పుజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి ,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కరదర్శి కొత్త కిషోర్ గౌడ్, సీనియర్ నాయకులు నర్సింగ్ రావు గుప్త, బొమ్మకు రమేష్,మాజీ కార్పొరేటర్లు బొమ్మకు కళ్యాణ్, రసాల వెంకటేష్ యాదవ్, మహేందర్ యాదవ్, సుమన్ నాయక్,ధనగాళ్ల యాదగిర్,పుల్లకండ్ల జంగా రెడ్డి, తోటకూర రవీందర్ యాదవ్,మాజీ ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## తల్లోజీ నరసింహ చారి పరామర్శకు బీజేపీ రాష్ట్ర నేత రాజేశ్వరరావు



**కూకట్‌పల్లి, జూలై 27 (జనంసాక్షి):** స్వయంసేవక్ తల్లోజీ నరసింహ చారి నిన్న రాత్రి తీవ్రమైన అస్వస్థతకు గురై, చికిత్స నిమిత్తం కూకట్‌పల్లి ఓమ్ని ఆసుపత్రిలో చేరారు. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు , ఈరోజు ఆసుపత్రికి వెళ్లి నరసింహ చారి ని పరామర్శించారు. నరసింహచారి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులతో మాట్లాడిన రాజేశ్వరరావు, మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలంటూ సూచించారు. త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు శ్రీనివాస్ గౌడ్, సంతోష్ గుప్తా, ఫణీంద్ర శర్మ పాల్గొన్నారు.

## నేటి యువత అబ్దుల్ కలాం బాటలో నడవాలి



**రాజేంద్రనగర్, జూలై28(జనంసాక్షి):** భారతరత్న మిసైల్ మాన్ దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం దేశానికే మార్గదర్శకులని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి పేర్కొన్నారు.ఆదివారం ఏపీజే అబ్దుల్ కలాం 10వ వర్ధంతిని పురస్కరించుకొని హైదర్షాకోట్ లోని అబ్దుల్ కలాం విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అబ్దుల్ కలాం జీవితం నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందని, కష్టపడి చదివి నీతి నిజాయితీతో అంచల ంచలుగా ఎదిగిన ఆయన జీవితం నేటి యువతకు స్ఫూర్తి ధాయకమని నేటి యువత ఆయన బాటలో నడవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరీష్ గౌడ్, రాంప్రసాద్, లక్ష్మణ్ ,సిద్దు, విష్ణు, శ్రీనివాస్, వేణు,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.